క్లుప్తంగా

సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి



వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య స్కూల్‌లోని విద్యార్థులకు గురువారం ఏజీఎం భాస్కర్‌రెడ్డి నాసా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలని, సైన్స్ పరిజ్ఞానంతో దేశాన్ని అభివృద్ధి వైపు నడిపేందుకు కృషి చేయాలని సూచించారు. అంతరిక్షం గురించి మానవులకు రవ్వంత కూడా తెలియదని, రాబోయే రోజుల్లో పరిజ్ఞానం మరింత పెరగనుండటంతో అంతరిక్షాన్ని ఇప్పుడున్న దానికంటే ఎక్కువగా తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం శ్రీవిద్య, శ్రీధర్ మాట్లాడుతూ ఈ కిట్లలో విద్యార్థుల ప్రాజెక్టుకు అవసరమైన సమాచారం, మార్గదర్శకం ఉంటడంతో వారికి ఎంతో ఉపయోగపడతాయన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



వీపనగండ్ల: మండలంలోని సంపత్‌రావుపల్లికి చెందిన ఆవుల నాగయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి గురువారం సర్పంచ్ రామేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ వెంకటేష్, పలువురు బీఆర్ఎస్ నాయకులు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భిక్షపతి, జనార్దన్‌రెడ్డి, మహేష్, ఎల్లస్వామి, సురేష్, ఆంజనేయులు, మైమూద్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం

■ ప్రజలు ఆశీర్వదించి వనపర్తి నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి పంపిస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంతో పాటు జానంపేట, వెంకటాపూర్, నాగసానిపల్లి, శేర్‌పల్లి, కంభాళాపురం, తాటిపాముల, నాగరాలలో పర్యటించారు.

■ కొత్తకోట మండలంలోని పాతజంగమాయపల్లి, వడ్డెవాటతండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరుతున్న వారికి దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

■ నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్‌కు ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని ఓయూ విద్యార్థులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం వారు పాన్‌గల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అంజన్న, శ్రీనివాస్‌యాదవ్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

■ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ తిపనప్ప అన్నారు. కొత్తకోటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనానికి దేవరకద్ర నియోజవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి, తిపనప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో వెంకటేష్, లక్ష్మీనారాయణ, బగ్గి కృష్ణయ్య, శ్రీను, జైదు శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

■ కేంద్రంలో, రాష్ట్రంలో నియంతృత్వ వాదుల పాలనను ఇంటికి సాగనంపాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లాకార్యదర్శి హన్మంతు అన్నారు. అవినీతి, ఆర్థిక దోపిడీలకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిమితమయ్యాయని మండిపడ్డారు. గురువారం ఆత్మకూర్ మండలంతో పాటు అమరచింత మండలంలోని మస్తీపూర్, నందిమళ్ల, కిష్టంపల్లి, నందిమళ్ల ఎక్స్‌రోడ్ వారు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాజన్న, ప్రసాద్, వెంకటేష్, వెంకటన్న, ఆంజనేయులు, వినోద్, భక్తి, కొండన్న, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

అరణ్యేశ్వరస్వామికి కార్తీక పూజలు

ధరూరు: మండలంలోని కోతులగిద్ద శివారులోని అరణ్యేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురువారం తెల్లవారు జామున మహిళలు, చిన్నారులు కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. అనంతరం గుట్టపై ఆలయం ముందు చిన్నారులు, భజన మండలి సభ్యులు ప్రత్యేక భజనలు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు తెలిపారు.

నగదు స్వాధీనం

మానవపాడు: కొర్విపాడు స్టేజీ వద్ద కర్నూల్ బస్సు కోసం వేచి చూస్తున్న వ్యక్తిని పోలీసులు తనిఖీ చేసి రూ.2 లక్షలు పట్టుకున్నట్లు ఎస్ రాములు గురువారం తెలిపారు. వ్యక్తి తమిళనాడు రాష్ట్రం మదురైకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఎటువంటి పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. సరైన పత్రాలు తీసుకుని వస్తే ఫిర్యాదు కమిటీ ముందు సమర్పిస్తామని తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం



కర్నెతండాలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘనపురం: రాష్ట్రంలో కారు వేగానికి బ్రేకులు లేవని, మూడోసారి అధికారం చేపట్టడం ఖాయమని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు వెనికి తండా, ముందలి తండా, కర్నెతండా, ఆముదంబండతండా, గార్లబండ తండా, షాపురం, మానాజీపేట, మల్కాపురం, దొంతికుంట తండా, రుక్కన్నపల్లి తదితర గ్రామాల్లో మంత్రి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మంత్రికి ప్రజలు ఘనంగా స్వాగతం పలకడతో పాటు ఖిల్లాఘనపురంలో ఆయనను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్‌లోని మీటర్‌లో ఉన్న కారు గుర్తుపై నొక్కితే మీటరు కుయ్ మనాలి.. కారు రయ్ మంటూ అసెంబ్లీకి వెళ్లాలన్నారు. గ్రామాల్లో బతుకమ్మలు, డప్పులు, డోళ్ల తదితర వాటితో ఘనంగా స్వాగతం పలకడంతో పాటుగా గ్రామంలోని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. తండాల్లో గిరిజనులు నృత్యాలు చేస్తూ మంత్రిని ఆహ్వానించారు. షాపురంలో మోటర్‌సైకిళ్ల ర్యాలీ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో డప్పు కళాకారులు ప్రత్యేక దరువులు కొడుతూ ప్రజలను ఉత్సాహపరిచారు.

అభివృద్ధిలో పరుగులు

వనపర్తి నియోజకవర్గంలో ఖిల్లాఘనపురం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని మంత్రి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించామని, ఇంటింటికీ తాగునీరు వస్తుందన్నారు. ఖిల్లాఘనపురం బ్రాంచ్‌కెనాల్, కమాలోద్దీన్‌పూర్ బ్రాంచ్‌కెనాల్ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరందించే కాల్వలను పూర్తి చేశామని తెలిపారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన ధాన్యపు రాసులు కనిపించడంతో సంతోషం కలుగుతుందన్నారు. 3వ తేదీ తరువాత ఇప్పుడు తిరుగుతున్న నాయకులు కనిపించరని చెప్పారు. అభివృద్ధి చేసే నాయకులను గెలిపించుకుంటే మునుముందు మండలం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఖిల్లాఘనపురంలో పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరగా మంత్రి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్, లక్ష్మారెడ్డి, రాళ్ల కృష్ణయ్య, బాలీశ్వర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, పురేందర్‌రెడ్డి, సర్పంచులు వెంకటరమణ, రాజునాయక్, శాంతి, బాలాంజనేయులుగౌడు, రాములు పాల్గొన్నారు.



బొడ్డెమ్మ ఆడుతున్న మహిళలు



నృత్యం చేస్తున్న మహిళలు



మంత్రికి బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

బీజేపీ జెండా ఎగురవేద్దాం



మహిళా కార్యకర్తలతో ముచ్చటిస్తున్న మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి

మక్తల్/ఊట్కూర్: నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగరవేస్తామని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఊట్కూర్ మండలంలోని పులిమామిడి, బిజ్వార్, లక్ష్మీపల్లి, మెగ్గంపూర్, అవుసలోనిపల్లి ఇంటింటి ప్రచారం చేశారు. మక్తల్ పట్టణంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య జలంధర్‌రెడ్డికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి నిత్యం కృషి చేస్తుందన్నారు. బీజేపీపై ప్రజలకు నమ్మకం ఉందని, ఈ సారి ఓటుతో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు గుణపాఠం చెబుతారన్నారు. అదేవిధంగా మక్తల్ పట్టణంలో జలంధర్‌రెడ్డి సతీమణి పద్మజారెడ్డి జోరుగా ప్రచారం చేస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావని, వైస్ చైర్‌పర్సన్ అఖిలారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ కర్నిస్వామి, ఈసరి నాగప్ప, కౌన్సిలర్లు కౌసల్య, అర్చన, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, రంగప్ప, తిమ్మప్ప, రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, నాగప్ప, కుర్వలింగం, ద్యావరింటి నర్సింహారెడ్డి, ఊట్కూర్ మండల అధ్యక్షుడు రమేష్, గీతా సెల్ జిల్లా కన్వీనర్ విజయన్‌గౌడ్, మహిళ మోర్చ జిల్లా నాయకురాలు జ్యోతి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



పులిమామిడిలో జలంధర్‌రెడ్డి

మాగనూర్: బీజేపీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో గురువారం బీజేపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బీజేపీ నాయకుడు అశోక్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలంటే అది ఒక్క బీజేపీతోనే సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో భీంరాజు, పరశురాం, సుమంత్, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం



భూత్పూర్/కొత్తకోట రూరల్/అడ్డాకుల: సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పోతులమడుగు, రావులపల్లి, హస్నాపూర్, శేరపల్లి, ఇప్పలపల్లి గ్రామాల్లో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్నాసాగర్‌లో గురువారం ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మండడి సరోజ్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో మత్స్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కొత్తకోట ఎంపీపీ గుంత మౌనిక వడ్డెవాట, చర్లపల్లి గ్రామాల్లో ప్రచారం సందర్భంగా ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మూసాపేట మండలం పోల్కంపల్లి, నిజాలాపూర్, వేముల గ్రామాల్లో గురువారం రాత్రి ప్రచారం నిర్వహించారు. ప్రదీప్ కుమార్‌గౌడ్, జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మ యాదవ్, సర్పంచులు శ్రీకాంత్‌రెడ్డి, సత్యమ్మ, అరుణ, కోఆప్షన్ మదీనా జమీర్, వివిధ గ్రామాల నాయకులు ఉన్నారు.

మద్యం పట్టివేత

అలంపూర్: తనిఖీల్లో మద్యం పట్టుబడినట్లు ఉండవెల్లి ఎస్ఐ బాలరాజు తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. అలంపూర్ చౌరస్తా నుంచి అలంపూర్‌కు వెళ్లే మార్గంలో గురువారం తనిఖీ నిర్వహించారు. తనిఖీలో కర్నూల్ జిల్లా మునగాలపాడుకు చెందిన మద్దిలేటిగౌడ్ బైక్‌ను తనిఖీ చేయగా అతని వద్ద 33 క్వాటర్ బాటిళ్లు లభించినట్లు తెలిపారు. 5.9 లీటర్ల మద్యం విలువ రూ.6,900 ఉంటుందని పేర్కొన్నారు. మద్యంతో పాటు బైక్‌ను స్వాధీనం చేసుకోని సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎర్రవల్లిచౌరస్తా: కారులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు ఇటిక్యాల ఎస్ఐ అశోక్‌బాబు తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. పెద్దదిన్నెకు చెందిన బాలేశ్వరుడు, జైనుద్దీన్‌లు కారులో పొగాకు కంపెనీ నుంచి పెద్దదిన్నె వైపు వెళ్తుండగా, మునుగాల స్టేజీ సమీపంలో పోలీసులు తనిఖీ చేశారు. కారులో రెండు కాటన్ల మద్యం 17.28 లీటర్ల (విలువ రూ.19,008) పట్టుకున్నట్లు తెలిపారు. మద్యంతో పాటు కారును సీజ్ చేసి పీఎస్‌కు తరలించి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

గద్వాల క్రైం: మద్యం తీసుకెళ్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. గురువారం సాయంత్రం గద్వాల మండలం పూడూరుకు చెందిన కృష్ణ రూ.30 వేల విలువ గల మద్యం తీసుకెళ్తున్నట్లు సమాచారం మేరకు పట్టణ శివారులో తనిఖీ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మాట తప్పం.. మడమ తిప్పం



ఆత్మకూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి

ఆత్మకూర్: మాట తప్పం.. మడమ తిప్పం.. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందటే శాసనం అని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని రేచింతల, వీరరాఘవపూర్, కత్తేపల్లి, తూంపల్లి, ఆరేపల్లి గ్రామాల్లో, ఆత్మకూర్ మున్సిపాలిటీ వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, రాష్ట్ర నాయకులు నాగరాజుగౌడ్, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, సిద్దార్థరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరోగమంలో అభివృద్ధి

మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిని ఎమ్మెల్యే చిట్టెం తిరోగమనంలోకి తీసుకొచ్చారని, కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధే తప్ప చెప్పుకోవడానికి పదేళ్ల కాలంలో ఏమి లేదని మండిపడ్డారు. ప్రజలను తన బానిసలుగా అనుకుంటున్న దొర కుటుంబం నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించి ఫామ్‌హౌజ్‌కు పంపించాలని కోరారు. వాకిటిశ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో గంగాధర్‌గౌడ్, అయ్యుబ్‌ఖాన్, తులసీరాజ్, పరమేష్, నల్గొండ శ్రీను, రహ్మతుల్లా, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్దన్, ఎస్టీడీ శ్రీను, గాలిపంపు శ్రీను, అజ్మత్, ఈర్లదిన్నె శ్రీను తదితరులు ఉన్నారు.

మక్తల్: నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరిని గెలిపించాలని బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సంగంబండ, గుర్లపల్లి, గడ్డంపల్లి, అనుగొండ, అంకేన్‌పల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా మక్తల్ పట్టణంలో వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, గడ్డంపల్లి హన్మంతు, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, పెద్ద సురయ్యగౌడ్, ఆంజనేయులుగౌడ్, సిదార్ధరెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, రవికుమార్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, కావలి శ్రీహరి, మధు, గణేష్‌కుమార్, రవికుమార్, నీలప్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీతాదయాకర్‌రెడ్డి

అమరచింత: వాకిటి శ్రీహరి గెలుపు కోసం పట్టణంలోని పది వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహాంకాళి విష్ణు, తిరుమలేష్, పోసిరిగారి విష్ణు, తౌఫిక్, విష్ణువర్ధన్‌యాదవ్, జుబేర్ అహ్మద్, ఘోరీ తదితరులు పాల్గొన్నారు.

‘మరోసారి ఆశీర్వదిస్తే అండగా ఉంటా’



వల్లభాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

వీపనగండ్ల: నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పనిచేశానని, మరోమారు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కొల్లాపూర్‌ను అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం సంపత్‌రావుపల్లి, వల్లభాపురంతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో నియంతలా పాలించిన కొందరు గ్రామాల్లో ఏజెంట్లను పోషించి ప్రజా సమస్యలను గాలికొదిలేశారని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో ప్రజా పాలన కావాలా? ఏజెంట్ పాలన కావాలా? ప్రజలే నిర్ణయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ రామన్‌గౌడ్, మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, సర్పంచ్‌లు అంజయ్యనాయక్, రామేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కొల్లాపూర్: కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పరంగా తెలంగాణ మళ్లీ వెనకబాటుకు వెళ్లినట్లే అని నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు అన్నారు. గురువారం ఆయన కొల్లాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

వార్డుల్లో..


కొల్లాపూర్ పట్టణంలోని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సోదరి వీణతో పాటు ఆయన తల్లి బిచ్చమ్మ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వార్డుల వారీగా ప్రచారాలు ముగిసిన అనంతరం వేలాదిమందిలో పట్టణంలోని ప్రధానవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.

రాజకీయ లబ్ధి కోసమే..

కోడేరు: మండలంలోని ఎత్తం గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి ఎమ్మెల్యే బంధువులపై తప్పుడు ఆరోపణలు చేయడం రాజకీయ లబ్ధి కోసమేనని తీగలపల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీకి చెందిన యువతి కృష్ణవేణి తీగలపల్లికి చెందిన రుషిక్‌కుమార్‌రెడ్డి ప్రేమించుకున్నారు. ఎత్తంలో ఎమ్మెల్యే బంధువు వెంకట్‌రాంరెడ్డి యువతికి ఎవరూ లేక చట్ట ప్రకారం దత్తత తీసుకొని ఏడాది క్రితం కన్యాదానం చేశారు. ఈ సందర్భంగా కల్యాణలక్ష్మి చెక్కు మంజూరు కాగా.. అది దొంగ చెక్కు అని ఎమ్మెల్యే బంధువు తీసుకున్నాడని ఎత్తం గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు వీడియోలు వైరల్ చేయడం సరికాదన్నారు. పెళ్లికి, దత్తతకు సంబంధించి చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్న అన్ని పత్రాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శివారెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి: బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం మండలంలోని పెద్దమారూర్‌లో ఎంపీపీ సోమేశ్వరమ్మ, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా కొనసాగాలన్నా. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బీసన్న, లక్ష్మీరెడ్డి, హరికిషన్‌రెడ్డి, ఎండీ మహాదేవ్, శ్రీనివాసులు, చంద్రయ్య, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: కొల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా గురువారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వెంకటయ్యనాయుడు మాట్లాడుతూ మరోసారి ఎమ్మెల్యేగా హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ రాములు



కొల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీరం వీణ



పాన్‌గల్‌లో..

సత్యసాయిబాబాకు ప్రత్యేక పూజలు



ఆత్మకూర్‌లో సాయిబాబా చిత్రపటానికి పూజలు చేస్తున్న భక్తులు

వనపర్తి టౌన్: భగవాన్ శ్రీసత్య సాయి బాబా జయంతిని గురువారం జిల్లా కేంద్రంలోని సాయి మందిరంలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయి సుప్రభాత సేవతో ప్రారంభమైన బాబా సేవను వేకువజామున మహా నగర సంకీర్తనలో భాగంగా భగవత్ నామస్మరణ చేస్తూ పట్టణ పుర వీధుల్లో పర్యటించారు. అనంతరం మందిరంలో సర్వధర్మ పతాకాన్ని కన్వీనర్ రమేష్‌రెడ్డి ఆవిష్కరించారు. సత్యసాయి బాబాకు అభిషేకం నిర్వహించి సాయి వ్రతంతో పాటు ఆలయంలోని గణపతి, ఆంజనేయస్వామి, శివుడు, గాయత్రి మాతలకు ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా సుమారు 250 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు నరహరి పుల్లయ్యశెట్టి, కరణం భాగ్యమ్మ, విశాలమ్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తకోట: భగవాన్ సత్యసాయిబాబ జయంతిని పురస్కరించుకొని స్థానిక భజన మండలి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. అదేవిధంగా పట్టణ శివారులో గల సాయిబాబా ఆలయంలో భక్తులకు, వనపర్తి జిల్లా పామిరెడ్డిపల్లిలో గల వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో రవిసాగర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్: భగవాన్ సత్యసాయిబాబా జయంతిని పట్టణంలోని సాయి మందిరంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 5గంటలకు ఓంకార సుప్రభాతం, జ్యోతులచే పురవీధుల గుండా ర్యాలీ తీశారు. ఉదయం 6.30గంటలకు పతాకావిష్కరణ, 8గంటలకు సర్వధర్మ పతాకావిష్కరణ, 9గంటలకు బాబా వారి వ్రతకల్పం, మధ్యాహ్నం అన్నదానం, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వై.తిప్పారెడ్డి, వేణుగోపాల్, రఘు, రమేష్, నీలేష్, ముక్తేశ్వర్, రామక్రిష్ణ, రవీందర్‌రెడ్డి, నవీన్, నాగరాజు, శ్రీవాణిలు పాల్గొన్నారు.

నిరంతరం అందుబాటులో ఉంటా



పార్టీలో చేరిన వారితో ఎల్లేని సుధాకర్‌రావు



పెద్దకొత్తపల్లి చిన్నకార్పాములలో ప్రచారం నిర్వహిస్తున్న సుధాకర్‌రావు సతీమణి భారతమ్మ

కొల్లాపూర్/పెంట్లవెల్లి/పెద్దకొత్తపల్లి: నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. గురువారం కొల్లాపూర్‌లో బీజేపీ పార్టీ కార్యాలయంలో పాన్‌గల్ మండలం దావాజిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్యయాదవ్‌తో పాటు పలువురు నాయకులు ఎల్లేని సమక్షంలో బీజేపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు అభివృద్ధి అంశాలను ప్రస్తావించకుండా ఇతర పార్టీ నాయకులను డబ్బులతో కొనుగోలు చేసే పనిలో పడ్డారని విమర్శించారు. అదేవిధంగా కొల్లాపూర్‌తో పాటు పెద్దకొత్తపల్లిలో ఎల్లేని సతీమణి భారతి, కుమార్తె తేజస్విని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట, సింగోటంలో ఎల్లేనిని ఆదరించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సింగోటం రామన్న ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శిరీష, సిద్దార్థ, జలాల్ శివుడు, భీమేశ్వర్ రెడ్డి ఉన్నారు.